విలేకరులు కావలెను

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్
రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న
పరివర్తన అవాజ్ దినపత్రికలో
పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్,
నియోజకవర్గ ఆర్.సిలు,
మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఉత్సాహం కలిగిన
యువతీ, యువకులు కావలెను.

సీనియర్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

పరివర్తన ఆవాజ్

TGBIL/25/A2214 తెలుగు ఉర్దూ దినపత్రిక

PARIVARTHANA AWAAZ

పేపర్‌లో యాడ్స్ కొరకు సంప్రదించండి

9704903467

8886183468

కామారెడ్డి - హైదరబాద్ - వరంగల్ - సంగారెడ్డి | 07-11-2026 శనివారం | సంపుటి:02 సంచిక : 37 | రూ॥ 5-00 పేజీలు : 3

అత్యంత వైభవంగ జోడికల్ రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించాలి.


ఆలయ చరిత్ర, చారిత్రాత్మక నేపథ్యం ప్రజలకు తెలిసే విధంగా ఏర్పాట్లు చేయాలి

ఆలయ అభివృద్ధి పనులను నవంబర్ 20 వరకు పూర్తి చేయాలి...



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 6: గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత వైభవోపేతంగా జీడికల్ శ్రీ వీరాచల రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని, ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన వసతులు కల్పించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.లింగాల ఘనపూర్ మండలం జీడికల్ లోని శ్రీ వీరాచల రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే కి ఆలయ పూజారులు వేద మంత్రాలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి జీడికల్ ఆలయాన్ని ప్రత్యేక శ్రద్ధతో, ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. జనగామ నుండి జీడికల్ వరకు 8కోట్లతో పంచాయతీ రాజ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని బ్రహ్మోత్సవాల నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో 31లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్, కమ్యూనిటీ టాయిలెట్స్ ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పచ్చదనం పెంపొదిస్తున్నట్లు వెల్లడించారు. దింతో పాటు బ్రహ్మోత్సవాలు జరగనున్న నవంబర్ 23నుండి డిసెంబర్ 5వ తేదివరకు ఆలయంలో సానిటేషన్, లైటింగ్, టాయిలెట్స్, త్రాగు నీరు వంటి వసతులు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయ చరిత్ర, చారిత్రాత్మక నేపథ్యం ప్రజలకు తెలిసే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వసతులు కల్పించాలని పేర్కొన్నారు. నవంబర్ 20వ తేదీన జరిగే సమీక్షా నాటికి అభివృద్ధి పనులన్నీటిని పూర్తి చేయాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి పనులు పూర్తి చేసేందుకు ఆర్డీవో బాధ్యత తీసుకోవాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జీడికల్ రామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలను ఘనంగా విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపీరామ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, స్థానిక సర్పంచ్ కొండబోయిన మమత, దేవాదాయ శాఖ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ నవంబర్ 6 రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ వైస్ ఎంపిపి మల్కపురం లక్ష్మయ్య గౌడ్ తండ్రి నారాయణ గౌడ్ ఇటీవల మరణించగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం రఘునాథపల్లి మాజీ జడ్పిటిసి బొల్లం అజయ్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకొని మరణించగా ఆయన పార్థివా దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజకీయంగా ఎంతో భవిష్యత్ ఉన్న అజయ్ ఆకస్మాతుగా ఆత్మహత్య చేసుకొని మరణించడం తీవ్రంగా కలచివేసినట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. అజయ్ లాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రవిచంద్ర తన సహచర రాజ్యసభ సభ్యులు పార్థసారథి రెడ్డి స్వగ్రామం కందుకూరులో మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభోత్సవానికి హాజరు.



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 6: ఇతర రంగాలతో పాటు వైద్య సేవల్లో కూడా హైదరాబాద్ నగరం గొప్పగా అభివృద్ధి చెందినదని,కరోనా మహమ్మారి ప్రబలినప్పుడు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర,ఒడిషా,చత్తీస్ గఢ్ తదితర రాష్ట్రాల రోగులు కూడా మెరుగైన వైద్యం కోసం ఇక్కడకు రావడం జరిగిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. హైదరాబాద్ మెడికల్ హెల్త్ హబ్ గా రూపాంతరం చెందిందని, రాజ్యసభలో తన సహచర సభ్యులు పార్థసారథి రెడ్డి 1500 పడకలతో అత్యాధునిక ఆస్పత్రిని నెలకొల్పడం అభినందనీయమన్నారు. కొందరు అడ్డుపడినప్పటికీ లాభాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో పార్థసారథి రెడ్డి నెలకొల్పారని తెలుసుకున్న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆస్పత్రి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రావడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ అగ్ర నాయకులు కూడా ఇందుకు తమ సమ్మతి తెలిపారన్నారు. రాజ్యసభ సభ్యులు, హైదరాబాద్ సింధు హాస్పటల్స్ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి స్వగ్రామం ఖమ్మం జిల్లా వేంసూరు మండలం కందుకూరులో శుక్రవారం ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటైంది. ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్యలు అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, అవసరమైన వారందరికి నాణ్యతా ప్రమాణాలతో కూడిన మెరుగైన వైద్యం అందించాలనే దూరదృష్టితో, ఎలాంటి లాభాల గురించి ఆలోచించకుండా సేవాభావంతోనే సింధు ఆస్పత్రిని నెలకొల్పారని కొనియాడారు.పార్థసారథి రెడ్డి క్రమశిక్షణ కలిగి కష్టపడి చదువుకుని ఉన్నతంగా ఎదిగారని,సుమారు 100 దేశాలలో ఆయన వ్యాపార కార్యకలాపాలు కొనసాగుతున్నాయని ఎంపీ రవిచంద్ర తెలిపారు.రాజ్యసభ ఎంపీలందరిలో పార్థసారథి రెడ్డినే అత్యంత ధనవంతులని,అయితే చట్టప్రకారం పన్నులు చెల్లించడంలో కూడా వీరే ప్రథములన్నారు.ఇప్పుడిక్కడ ఉన్న ఆస్పత్రి బస్సులో క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన వివిధ ముందస్తు పరీక్షలు చేస్తారని,నిర్ధారణ అయిన వారికి మందులతో పాటు అవసరమైన వైద్య సేవలు ఉచితంగా అందిస్తారని ఎంపీ రవిచంద్ర వివరించారు.మా అమ్మాయి కూడా డాక్టర్ అని,గైనకాలజీ,అంకాలజీ ప్రత్యేకతలతో మహిళల ఆరోగ్య పరిరక్షణకు తన వంతు కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు. సత్తుపల్లి ప్రాంత వాసులకు వైద్య సేవలందించాక ఇదే బన్సు కొత్తగూడెం నియోజకవర్గ వాసులకు అందుబాటులోకి వస్తుందని ఆయన తెలిపారు.పార్లమెంటులో తెలంగాణ ప్రజల పక్షాన గట్టిగా మాట్లాడేందుకు సహచర సభ్యులు పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు అందిస్తున్న ప్రోత్సాహం, అంతకుముందు సురేష్ రెడ్డి అందించిన మద్దతు మర్చిపోలేమన్నారు. ఈ సందర్భంగా సింధు హాస్పటల్స్ చైర్మన్ పార్థసారథి రెడ్డి ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు.

మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారులను అభినందించిన ఎమ్మెల్యే నాగరాజు



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 6: హన్మకొండ మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన చిన్నారులు తమ స్వహస్తాలతో ఎంతో అందంగా తయారుచేసిన మట్టి దీపాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సుబేదారిలోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు.చిన్నారులు ఎంతో ఆసక్తి, సృజనాత్మకతతో తమ చేతులతో మట్టి దీపాలను తయారు చేయడం పట్ల ఎమ్మెల్యే నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రతిభను, కృషిని ప్రత్యేకంగా అభినందిస్తూ చిన్నారులను ప్రోత్సహించారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే వారు మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు స్వయంగా తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా మట్టి దీపాలను తయారుచేసిన చిన్నారులకు, వారికి శిక్షణనిస్తూ ప్రోత్సహిస్తున్న మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులు రామలీల కి ఎమ్మెల్యే నాగరాజు అభినందనలు తెలియజేశారు

పతి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, డాక్టర్ అనితా రెడ్డి, అనీల్ చందర్



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తనఅవాజ్. తెలుగు దినపత్రిక నవంబర్ 6: హన్మకొండ సర్కూట్ గెస్ట్ హౌస్ ఎదురుగా నున్న స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో మేనేజింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశం లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అనీల్ చందర్, ఫార్మర్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి, డి. సి. పీ. యూ ప్రవీణ్, హాజరై మాట్లాడుతూ ప్రతీ స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ నిబంధనలను అనుసరించి సంస్థలు నిర్వహించాలని, పిల్లలు జువైనల్ జస్టిస్ ఆక్ట్ పరిధిలో ఉంటారని పిల్లల కేర్ అండ్ ప్రొటెక్షన్ చూసుకోవడం అందరి బాధ్యత అని, ప్రభుత్వం పిల్లల సంక్షేమం గురించి ఎంతో ఆలోచించి సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసింది అది సక్రమంగా పిల్లలకు చేరేలా సంబంధిత అధికారులు చూడాలని అన్నారు,, ప్రతి సంస్థ మేనేజింగ్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని దానిలో పిల్లల సంక్షేమం గురించి ఆలోచనలు చేసి అమలు పరచాలని, అన్నారు, ప్రతి ఒక్క పిల్లలది బయోడెటా,హిస్టరీ , మెడికల్ హిస్టరీతో కూడిన ఫైల్ మెయింటెన్ చేయాలని, సంస్థలు ఎప్పటికప్పుడు లైసెన్స్ రెన్యూవల్ చేయించుకోవాలని నిర్వహకులకు సూచించారు, పిల్లల హక్కులకు భంగము కలిగించకుండా వారికి బంగారు భవిష్యత్తునివ్వడం, అందమైన బాల్యాన్ని అందించడం అందరి బాధ్యత అని అన్ని డిపార్ట్మెంట్స్ సమన్వయం తో పనిచేస్తే ఇది సాధ్య పడుతుందని, అనీల్ చందర్, డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, పిల్లలకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలు, వసతి గురించి చూసి, అడిగి తెలుసుకున్నారు, మానసిక దివ్యాంగులైన పిల్లలను చక్కగా చూసుకుంటున్న నిర్వహకులు, టీచర్స్ ని అభినందించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్షీనారాయణ, , చైల్డ్ లైన్ ప్రతినిధి, సుచరిత, వసుధ, హరిత తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 6: జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరాయంగా స్వచ్ఛమైన తాగునీటిని అందించడంతో పాటు, పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.జిల్లా స్థాయిలో నిర్వహించిన జిల్లా నీటి సరఫరా, పారిశుధ్య మిషన్ (ణఔవీ) కమిటీ సమావేశంలో తాగునీటి సరఫరా, మిషన్ భగీరథ పనుల పురోగతి, నీటి నాణ్యత పరీక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నవంబర్ 11న సంబంధిత గ్రామాలు గ్రామ పంచాయతీ సెక్రెటరీలతో మండలాల వారిగా సమీక్షలు నిర్వహించి నవంబర్ 15 నుండి డిసెంబర్ 31 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నీటి సరఫరా వ్యవస్థలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. నీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలని తెలిపారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,ఆర్ డబ్యూ ఎస్ ఇ ఇ నిర్మల, డియం అండ్ హెచ్ ఓ రాజి రెడ్డి జడ్పీ సీఈవో వసంత, ఆత్మ పిడి విజయ నిర్మల సంబంధిత అధికారులు పాల్గొన్నారు

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను పూర్తి చేయాలి:

వైద్యశాఖ అధికారులకు కలెక్టర్ సత్య శారద ఆదేశం



వరంగల్. జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 6: జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.జిల్లాలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, పురోగతి, లక్ష్యాల సాధనపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాతా శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గర్భిణుల నమోదు, ఏఎన్‌సీ సేవలు, ప్రసవాల వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని, సిజేరియన్ ప్రసవాలు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి కారణాలను విశ్లేషించాలని ఆదేశించారు.లింగ నిర్ధారణ పరీక్షలు, అక్రమ గర్భస్రావాల నివారణకు పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని, టీకా కార్యక్రమాలకు సంబంధించి యూ-విన్ పోర్టల్‌లో పెండింగ్ వివరాలను వెంటనే నమోదు చేయాలన్నారు. హైపర్‌టెన్షన్, మధుమేహ వ్యాధుల స్క్రీనింగ్‌ను వంద శాతం పూర్తి చేసి బాధితులకు నిరంతర వైద్య సేవలు అందించాలని సూచించారు.డెంగ్యూ, మలేరియా నియంత్రణకు ఫీల్డ్ సర్వేలు, డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స, రోగుల వివరాల నమోదు ప్రక్రియను మెరుగుపరచాలన్నారు. డీబీటీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారులు, వైద్యాధికారుల సమన్వయంతో కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పెండింగ్ అంశాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, పురోగతి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు.నిని--కలెక్టర్‌ను కలిసిన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్...నినిసమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎన్‌టీఈపీ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుమలత అనంతరం కలెక్టర్‌ను కలిసి క్షయ నియంత్రణ కార్యక్రమంలో డీబీటీ ప్రక్రియను వేగవంతం చేయాలని, జోష్ టీమ్‌ల ఏర్పాటుకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజారెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాజిదా, డాక్టర్ ఇక్తిదార్ అహ్మద్, డాక్టర్ అరుణ్ జోషి, డాక్టర్ రవీందర్, డాక్టర్ మానస శ్యామల, జిల్లాలోని వైద్యాధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుపై కలెక్టర్లకు సీఎస్ దిశానిర్దేశం: విద్య, తాగునీరు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి పనులపై ప్రత్యేక దృష్టిని





నివరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 6: ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలని, విద్య, వి బి జి ఆర్ ఎ ఎం జి పథకం, చేయూత పింఛన్ల వెరిఫికేషన్, తాగునీటి సరఫరా, గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు సూచించారు.శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, లక్ష్యాల సాధనపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ కలెక్టరెట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు. ఈ వీసీ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజ్జు మాట్లాడుతూ,లి సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధుల వినియోగాన్ని పూర్తి స్థాయిలో చేపట్టాలని సీఎస్ సూచించారు. జనవరి మొదటి వారంలోగా ఈ రెండు పథకాల నిధుల వ్యయాన్ని గరిష్టంగా 100 శాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అదనపు నిధులు విడుదల చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.పీఎంశ్రీ పథకం కింద మొత్తం రూ.538 కోట్ల నిధులు కేటాయించగా, ఇప్పటివరకు 10 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 794 పాఠశాలలను పీఎం శ్రీ పాఠశాలలుగా ఎంపిక చేశామని, ఆయా పాఠశాలల్లో నిధుల వినియోగంతో పాటు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యా ఫలితాల మెరుగుదలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.పీఎం శ్రీ నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి ప్రతి 10 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు.2026-27 ఆర్థిక సంవత్సరానికి సమగ్ర శిక్ష అభియాన్ కింద రూ.1,763 కోట్లు కేటాయించగా, ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.960 కోట్లు ఉందని, ఇప్పటివరకు కేవలం రూ.79 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం నిధుల వినియోగంలో ఉన్న పరిస్థితిని తెలియజేస్తోందని అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్, వి బి జి ఆర్ ఎ ఎం జి పథకాలను సమన్వయం చేసుకుంటూ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, విద్యాసంస్థల్లో అదనపు తరగతి గదులు, అవసరమైన మరుగుదొడ్లు, ఇతర మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు.నికేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ ముఖ్యమంత్రి డాష్‌బోర్డులో ఉన్నాయని, ప్రతి జిల్లా పనితీరును మెరుగుపరచాలని కలెక్టర్లకు సూచించారు. ఈ ఏడాది పాఠశాల యూనిఫారాలు, విద్యార్థుల కిట్ల పంపిణీలో జరిగిన జాప్యాన్ని వచ్చే విద్యా సంవత్సరంలో పునరావృతం కాకుండా చూడాలని, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే యూనిఫారాలు, కిట్లు అందేలా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అన్ని పాఠశాలలను అధికారులు తరచూ సందర్శించి, అక్కడి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, మధ్యాహ్న భోజనం, అల్పాహార పథకాలు అన్ని పాఠశాలల్లో నాణ్యతతో అమలయ్యేలా చూడాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నిని--తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత...నినివేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సీఎస్ సంజయ్ జాజ్జు సూచించారు. సింగూరు ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని అందించేందుకు సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ఇప్పటికే రూ.20 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.మంజూరైన నిధులతో ప్రైవేట్ బోర్‌వెల్ వనరులను వినియోగించుకోవడం, దూర ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని రవాణా చేయడం, అవసరమైతే కొత్త బోర్‌వెల్లు తవ్వించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ప్రక్రియను నవంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి జిల్లాలో జిల్లా తాగునీటి కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీల్లో జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు సభ్యులుగా ఉండాలని తెలిపారు.జిల్లా కమిటీ ప్రతి వారం సమావేశమై తాగునీటి సరఫరా పరిస్థితిని సమీక్షించాలని, నవంబర్ నెలాఖరులోగా మండల స్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.నవంబర్ 15వ తేదీలోగా చేతిపంపులు, బోర్ పంపులు, బహిరంగ బావులు తదితర తాగునీటి మౌలిక సదుపాయాలకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు.నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తాగునీటి సరఫరాలోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.మిషన్ భగీరథ పైప్‌లైన్లలో ప్రెజర్ వాల్వ్‌లను నిరంతరం పర్యవేక్షించాలని, నీరు వృథా కాకుండా చూడాలని, అక్రమ నీటి కనెక్షన్లు, అక్రమ ట్యాపింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.నిని--వి బి జి ఆర్ ఎ ఎం జి ద్వారా నాణ్యమైన పనులు చేపట్టాలి...నినివి బి జి ఆర్ ఎ ఎం జి పథకం అమలుపై మాట్లాడుతూ, నవంబర్ నెలలో ప్రస్తుతం రోజుకు సగటున 5.5 లక్షల మంది కూలీలు పనులు పొందుతున్నారని సీఎస్ తెలిపారు. గత రెండేళ్లతో పోలిస్తే ఉపాధి కల్పనలో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు.గత సంవత్సరాల్లో నవంబర్ నెలలో సగటున 25 వేల మందికి మాత్రమే పనులు కల్పించగా, ప్రస్తుతం రోజుకు దాదాపు 5.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు.వి బి జి ఆర్ ఎ ఎం జి ద్వారా చేపట్టే పనులు నాణ్యతతో ఉండాలని, మార్చి నెలాఖరు నాటికి 12 కోట్ల పనిదినాల లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని, సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. అవసరమైన కొత్త సోషల్ మీడియా ఖాతాలను ప్రారంభించి, తగిన హ్యాష్‌ట్యాగ్‌లతో ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.నిని--ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి..నినిదీపావళి పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం ప్రారంభించిన "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" కార్యక్రమంలో భాగంగా పూర్తయిన అన్ని ఇందిరమ్మ ఇళ్లకు కొత్త లోగోతో కూడిన స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో నిర్వహించే వేడుకలను సోషల్ మీడియా ఖాతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో ఇప్పటివరకు కేవలం 43 వేల ఇళ్లకు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు, మొదటి విడతలో మరో లక్ష ఇళ్ల మంజూరు ప్రక్రియ పెండింగ్‌లో ఉందని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.నిఒక ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ద్వారా సుమారు 10 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, గృహ నిర్మాణ కార్యక్రమం ద్వారా ఉపాధి కల్పనకు కూడా అవకాశం ఉందని తెలిపారు.ఇసుక ధరలు కొన్ని జిల్లాల్లో అధికంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించే విషయంలో "మన ఇసుక -- మన వాహనం" యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని సీఎస్ సూచించారు.ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితంగా అందించాలని, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయాలని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు ఇసుక ద్వారా పొందుతున్న ప్రయోజనాలను, ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సిమెంట్ బస్తాను రూ.230 చొప్పున సరఫరా చేయాలని, ఒక్కో బస్తాపై లబ్ధిదారుడికి రూ.100 ప్రయోజనం కలుగుతుందని, మొత్తం సుమారు రూ.50 వేల వరకు ప్రయోజనం అందే అవకాశం ఉందని తెలిపారు.సబ్సిడీ సిమెంట్ బస్తాల ద్వారా లబ్ధిదారులకు కలిగే ప్రయోజనం పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎస్ సంజయ్ జాజ్జు ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) వైవీ గణేష్ డియార్వో విజయలక్ష్మి, నిడిఆర్డీఓ నాగ పద్మజ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

రాజీవ్ గాంధీ టౌన్‌షిప్‌లో మౌలిక వసతుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

90 శాతం పూర్తయిన నిర్మాణ పనులు.. మిగిలిన పనులకు వేగం పెంచాలినిపరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్ సత్య శారద సమీక్ష



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 6:కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో భూములు కోల్పోయిన వారికి కేటాయించిన రాజీవ్ గాంధీ టౌన్‌షిప్‌లో మౌలిక వసతుల అభివృద్ధి పనుల త్వరితగతిన పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు.రాజీవ్ గాంధీ టౌన్‌షిప్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై శుక్రవారం వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ భవనం, ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెటర్నరీ ఆసుపత్రి తదితర మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టిన నిర్మాణ పనులను సమీక్షించారు.ఇప్పటికే చేపట్టిన నిర్మాణ పనులు సుమారు 90 శాతం పూర్తయ్యాయని అధికారులు వివరించారు. మిగిలిన పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే, కలెక్టర్ సూచించారు. రాజీవ్ గాంధీ టౌన్‌షిప్‌లో నివసించే ప్రజలకు విద్య, వైద్యం, ఇతర ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని పేర్కొన్నారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జోనల్ మేనేజర్ స్వామి, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ,గీసుకొండ తహసిల్దార్ రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నరకాసుర వధ ఏర్పాట్లు పక్కాగా చేయాలి

అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 6:నినినరకాసుర వధ కార్యక్రమాలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సదుపాయాలు సమకూర్చాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు.నిశుక్రవారం నగరంలోని రంగలీల మైదానం, రంగశాయిపేట మహాకాళి దేవాలయం వద్ద వేడుకల నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నిఅనంతరం వరంగల్ నాయుడు పెట్రోల్ పంపు వెనుక సాయినగర్‌లో నిర్మించిన సీసీ రోడ్లు, మురుగు కాలువలు, ఏనుమాముల మార్కెట్ సమీపంలోని సుందరయ్య నగర్‌లో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను పరిశీలించారు. హసన్‌పర్తిలోని ఎర్రగట్టు గుట్ట వద్ద నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్లను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్మాణాల నాణ్యతను పరిశీలించి, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సంజయ్ కుమార్, రవికుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉర్సు గుట్ట రంగాలీల మైదానం లో వైభవంగా నరకాసుర వధ కార్యక్రమం

నరకాసురుని దహనాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి కొండా సురేఖ

భారీ సంఖ్యలో పాల్గొన్న ప్రజలు.. ఉత్సాహభరితంగా సాగిన వేడుకలు.



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 6..ఉర్సులోని రంగలీల మైదానంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన నరకాసుర వధ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, వరంగల్ తూర్పు శాసనసభ్యురాలు కొండా సురేఖ, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి ప్రజాప్రతినిధులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, ఉత్సవ కమిటీ నిర్వాహకులతో కలిసి రిమోట్ ద్వారా నరకాసురుని వధ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నరకాసురుని భారీ ప్రతిమ దహనంతో మైదానం సందడిగా మారింది.నరకాసుర వధ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ వేడుకలు ప్రజల్లో ధర్మం, సత్యం, విజయానికి సంబంధించిన స్ఫూర్తిని నింపుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.నికార్యక్రమాన్ని వీక్షించేందుకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రజల ఉత్సాహం, సందడి మధ్య నరకాసుర వధ వేడుకలు ఘనంగా ముగిశాయి.

రోళ్లపాడు భిల్యా తండాలో విషాదం..

విద్యుత్ తీగలు తెగిపడి మూడు గేదెలు మృతి



పరివర్తన అవాజ్ టేకులపల్లి, నవంబర్ 06 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం రోళ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని భిల్యా తండాలో విషాద ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ తీగలు తెగిపడటంతో మూడు గేదెలు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి.స్థానికులు, బాధితుల వివరాల ప్రకారం.. భిల్యా తండాకు చెందిన ధారావత్ కుమారికి చెందిన గేదెలు జమాయిల్ తోటలో మేత మేస్తున్న సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ తీగలు తెగి వాటిపై పడ్డాయి. దీంతో విద్యుత్ ప్రవాహానికి గురైన మూడు గేదెలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాయి. కుటుంబానికి జీవనాధారంగా ఉన్న గేదెలు ఒకేసారి మృతి చెందడంతో బాధితురాలు ధారావత్ కుమారి కన్నీరుమున్నీరుగా విలపించారు. పాడి పరిశ్రమ, వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న తమ కుటుంబానికి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.సమాచారం అందుకున్న స్థానికులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, బెల్టుల పంపిణీ



పరివర్తన అవాజ్ టేకులపల్లి, నవంబర్ 06 : టేకులపల్లి మండలం ఆర్‌సీ పేట గ్రామపంచాయతీ పరిధిలోని మురుట్ల గ్రామ యూపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, బెల్టులను పంపిణీ చేశారు. బాన్సి, ప్రహర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల అవసరాలను గుర్తించి ఈ సామగ్రిని అందజేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమానికి సహకరించిన ఆర్‌సీ పేట గ్రామ సర్పంచ్ వాసం సువర్ణ, ఉపసర్పంచ్ రాఘవేంద్ర, యువ నాయకుడు శివకు ఫౌండేషన్ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆనందాన్ని నింపడంతో పాటు వారి చదువుకు ప్రోత్సాహాన్నిస్తాయని పేర్కొన్నారు

ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

పరకాల పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు సిఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్6:శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్, పరకాల, నడి కూడా, ఆత్మకూరు , దామెర, సంగెం, గీసుకొండ మండలాలు,15, 16,17వ డివిజన్ లకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....53 మంది లబ్ధిదారులకు 53లక్షల6148 వేల రూ విలువగల కళ్యాణ లక్ష్మి మరియు 221 మంది లబ్ధిదారులకు 77లక్షల 35 వేల రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసామన్నారు.అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా 6841 మందికి 47కోట్ల 94 లక్షల 56వేల 510 రూ విలువగల చెక్కులను పంపిణీ చేశామన్నారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు దనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పరకాల ఇందిరా మహిళా డైరీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, నన్న వడ్లకు రూ 500 బోనస్,నన్న బియ్యంపంపిణీ,మహాలక్ష్మి ,గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

పద్మశ్రీ డాక్టర్ బి.వి. రావు సేవలు పౌల్ట్రీ రంగానికి చిరస్మరణీయం.-

ఎర్రబెల్లి ప్రదీప్ రావు

ఎన్ ఈ సి సి డే సందర్భంగా బి.వి. రావు విగ్రహానికి నివాళులు.

ఎంజీఎం ఆసుపత్రిలో రోగులకు ఉడకబెట్టిన కోడిగుడ్ల పంపిణీ..



వరంగల్ జిల్లా ప్రతినిధి పరివర్తన అవాజ్ తెలుగు దినపత్రిక నవంబర్ 6: పౌల్ట్రీ రంగ పితామహుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వర్గీయ డాక్టర్ బి.వి. రావు 91 వ జన్మదినం మరియు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (ఎన్ ఈ సి సి) డే సందర్భంగా హంటర్ రోడ్డులోని బి.వి. రావు భవన్‌లో ఆయన విగ్రహానికిఎన్ ఈ సి సి వరంగల్ జోనల్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు , వరంగల్ పౌల్ట్రీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మార్తినేని ధర్మారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ.. భారతదేశంలో పౌల్ట్రీ రంగ అభివృద్ధికి డాక్టర్ బి.వి. రావు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశంలో కోళ్ల పరిశ్రమను వ్యవస్థీకృత రంగంగా అభివృద్ధి చేయడంతో పాటు, పౌల్ట్రీ రంగంలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టి లక్షలాది మంది రైతులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. నాణ్యమైన కోడిగుడ్లు, కోడి మాంసం ఉత్పత్తి ద్వారా దేశ ప్రజలకు పౌష్టికాహారం అందుబాటులోకి తీసుకురావడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.గుడ్డు సంపూర్ణ పోషకాహారానికి ప్రతీక..ప్రతి ఒక్కరూ తమ రోజువారీ ఆహారంలో గుడ్డును భాగం చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రదీప్ రావు గారు సూచించారు. గుడ్డులో శరీర ఎదుగుదలకు అవసరమైన నాణ్యమైన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉంటాయని, పిల్లల ఎదుగుదలకు, విద్యార్థుల ఆరోగ్యానికి, పెద్దల శారీరక దృఢత్వానికి గుడ్డు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే గుడ్డు అత్యుత్తమ పోషకాహార వనరులలో ఒకటని, గుడ్డు వినియోగంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు.అనంతరంఎన్ ఈ సి సి డే సందర్భంగా సామాజిక బాధ్యతలో భాగంగా వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిని సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు ఉడకబెట్టిన కోడిగుడ్లను పంపిణీ చేశారు. పోషకాహారం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు, పౌల్ట్రీ రైతుల కృషిని గుర్తు చేస్తూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.నిడాక్టర్ బి.వి. రావు ఆశయాలకు అనుగుణంగా పౌల్ట్రీ రంగ అభివృద్ధికి, కోళ్ల రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ, ప్రజల్లో గుడ్డు వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఎన్ ఈ సి సి నిరంతరం ముందుంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.వీరితోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ కోళ్ల రైతులు రామారావు, సుబ్రహ్మణ్యం, హరిబాబు,శ్రీనివాస్ రెడ్డి,రాంప్రసాద్, కర్ణాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రమణారెడ్డి, రాజేందర్, రాజేశ్వరరావు, వెంకటేశ్వరరావు, రవికుమార్, యుగేందర్రావు, ఎన్ ఈ సి సి స్టాఫ్ వినయ్ మరియు సుమన్ తదితరులు పాల్గొన్నారు.